| 3వ అధ్యాయము | | # Luke Chapter 3 |
|---|---|---|
| తిబెరికైసరు ఏలుబడిలో పదునైదవ సంవత్సరమందు యూదయకు పొంతి పిలాతు అధిపతి గాను, గలిలయకు హేరోదు చతుర్థాధిపతి గాను, ఇతూరయత్రకోనీ దేశములకు అతని తమ్ముడైన ఫిలిప్పు చతుర్థాధిపతి గాను, అబిలేనే దేశమునకు లుసానియ అధిపతి గాను, | 1 | Now in the fifteenth year of the reign of Tiberius Caesar, Pontius Pilate being governor of Judaea, and Herod being tetrarch of Galilee, and his brother Philip tetrarch of Ituraea and of the region of Trachonitis, and Lysanias the tetrarch of Abilene, |
| అన్నయు కయపయు ప్రధానయాజకులుగాను, ఉన్న కాలమున అరణ్యములో నున్న జెకర్యా కుమారుడైన యోహాను నొద్దకు దేవుని వాక్యము వచ్చెను. | 2 | Annas and Caiaphas being the high priests, the word of God came unto **John** the son of Zacharias in the wilderness. Mal 4:5 Matt 3:1 Mark 1:4 John 1:28 |
| అంతట అతడు వచ్చి పాప క్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము పొందవలెనని యొర్దాను నదీ ప్రాంతమందంతట ప్రకటించుచుండెను. | 3 | And he **came** into all the country about Jordan, preaching the baptism of repentance for the remission of sins; Matt 3:5 Mark 1:5 |
| "అరణ్యములో కేకలు వేయుచున్న యొకని శబ్దము - ప్రభువు మార్గము సిద్ధపరచుడి, ఆయన త్రోవలు సరాళము చేయుడి, | 4 | As it is written in the book of the words of Esaias the prophet, saying, **The voice** of one crying in the wilderness, Prepare ye the way of the Lord, make his paths straight. Isa 40:3, Matt 3:3, Mark 1:3, Luke 1:17, Luke 1:76, John 1:23 |
| ప్రతి పల్లము పూడ్చబడును, ప్రతి కొండయు మెట్టయు పల్లము చేయబడును, వంకర మార్గములు తిన్ననివగును, కరకు మార్గములు నున్నవి అగును, | 5 | Every valley shall be filled, and every mountain and hill shall be brought low; and the crooked shall be made straight, and the rough ways shall be made smooth; Isa 40:4 |
| సకల శరీరులు దేవుని రక్షణ చూతురు." అని ప్రవక్తయైన యెషయా వాక్య గ్రంథములో వ్రాయబడినట్లు ఇది జరిగెను. | 6 | And all flesh shall see the salvation of God. Isa 40:5 |
| అతడు తన చేత బాప్తిస్మము పొందవచ్చిన జనసమూహము లను చూచి - "సర్ప సంతానమా, రాబోవు ఉగ్రత నుండి తప్పించు కొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెవడు? | 7 | Then said he to the multitude that came forth to be baptized of him, O **generation** of **vipers**, who hath warned you to flee from the **wrath to come**? Gen 3:1, Matt 3:7, Matt 12:34, Matt 23:33, John 8:44, Rev 20:2 |
| మారు మనస్సునకు తగిన ఫలములను ఫలించుడి, అబ్రాహాము మాకు తండ్రియని మీలో మీరనుకొన మొదలు పెట్టు కొనవద్దు దేవుడు ఈ రాళ్ళవలన అబ్రాహామునకు పిల్లలు పుట్టింప గలడని మీతో చెప్పుచున్నాను. | 8 | Bring forth therefore **fruits** worthy of repentance, and begin not to say within yourselves, We have **Abraham** to our father: for I say unto you, That God is able of these stones to raise up children unto Abraham. Matt 3:8 Matt 3:9, Luke 16:24, John 8:33, John 8:39, John 8:53, Rom 9:7 |
| ఇప్పుడే గొడ్డలి చెట్ల వేరున నుంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును" అని చెప్పెను. అందుకు | 9 | And now also the axe is laid unto the root of the trees: every tree therefore which bringeth not forth good fruit is **hewn down**, and cast into the fire. Matt 3:10, Matt 7:19, Luke 13:7, Luke 13:9, John 15:6 |
| జనులు ఆలాగైతే మేమేమి చేయవలెనని అతని నడుగగా, | 10 | And the people asked him, saying, What shall we do then? |
| అతడు - రెండు అంగీలు వున్నవాడు ఏమియు లేని వానికియ్య వలెననియు, ఆహారము గలవాడును ఆలాగే చేయవలెననియు వారితో చెప్పెను. | 11 | He answereth and saith unto them, He that hath two coats, let him impart to him that hath none; and he that hath **meat**, let him do likewise. |
| సుంకరులును బాప్తిస్మము పొందవచ్చి - "బోధకుడా, మేమేమి చేయవలయున"ని ఆయన నడుగగా, | 12 | Then came also **publicans** to be baptized, and said unto him, Master, what shall we do? Matt 21:32 |
| ఆయన - "మీకు నిర్ణయింపబడిన దానికంటె ఎక్కువ తీసుకొనవద్దు" అని వారితో చెప్పెను. | 13 | And he said unto them, Exact no more than that which is appointed you. |
| సైనికులును - "మేమేమి చేయవలెను" అని అతని నడిగిరి. అందుకతడు - "ఎవనిని బాధపెట్టకయు, ఎవని మీదను అపనింద వేయకయు, మీ జీతములతో తృప్తి పొంది యుండుడు" అనివారితో చెప్పెను. | 14 | And the soldiers likewise demanded of him, saying, And what shall we do? And he said unto them, Do violence to no man, neither accuse any falsely; and be content with your wages. |
| పజలు కనిపెట్టుచు, ఇతడుక్రీస్తయి యుండునేమో అని అందరును యోహానును గూర్చి తమ హృదయములలో ఆలోచించుకొనుచుండగా, | 15 | And as the people were in expectation, and all men mused in their hearts of John, whether he were the Christ, or not; |
| యోహాను-"నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను అయితే నాకంటె | 16 | John answered, saying unto them all, I indeed |

| | | |
|---|---|---|
| శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు ఆయన చెప్పుల వారును విప్పుటకైనను నేను పాత్రుడను కాను ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును | | baptize you with **water**; but one mightier than I cometh, the latchet of whose shoes I am not worthy to unloose: he shall baptize you with the Holy Ghost and with **fire**:Matt 3:11, Mark 1:8, John 1:26 Isa 4:4, Mal 3:2, Matt 3:11 |
| ఆయన చేట ఆయన చేతిలో నున్నది ఆయన తన కళ్ళమును బాగుగా శుభ్రము చేసి, తన కొట్టులో గోధుమలు పోసి ఆరని అగ్నితో పొట్టు కాల్చి వేయును" అని అందరితో చెప్పెను. | 17 | Whose fan is in his hand, and he will throughly purge his floor, and will gather the wheat into his garner; but the chaff he will burn with fire unquenchable. |
| ఇదియును గాక అతడింకను చాలా సంగతులను చెప్పి ప్రజలను హెచ్చరించుచు వారికి సువార్త ప్రకటించు చుండెను. | 18 | And many other things in his exhortation preached he unto the people. |
| అయితే చతుర్థాధిపతియైన హేరోదు చేసిన సకల దుష్కార్యముల నిమిత్తమును, అతని సోదరుని భార్యయైన హేరోదియ నిమిత్తమును యోహాను అతనిని గద్దించి నందుకు | 19 | But **Herod** the tetrarch, being reproved by him for Herodias his brother Philip's wife, and for all the evils which Herod had done, Matt 14:3 |
| అదివరకు తాను చేసినవన్నియు చాలవన్నట్లు అతడు యోహానును చెరసాలలో వేయించెను. | 20 | Added yet this above all, that he shut up John in prison. |
| ప్రజలందరును బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడా బాప్తిస్మము పొంది ప్రార్థన చేయుచుండగా ఆకాశము తెరవబడి, | 21 | Now when all the people were baptized, it came to pass, that Jesus also being **baptized**, and praying, the heaven was opened, Matt 3:13 Mark 1:9 John 1:29 |
| పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను. అప్పుడు "నీవు నా ప్రియ కుమారుడవు నీయందు నేనానందించుచున్నాను" అని ఒక శబ్దము ఆకాశమునుండి వచ్చెను. | 22 | And the Holy Ghost descended in a bodily shape like a dove **upon** him, and a voice came from heaven, which said, Thou art my beloved Son; in thee I am well pleased. Isa 11:2 Matt 3:16 Mark 1:10 John 1:32,33 |
| యేసు బోధింప మొదలు పెట్టినప్పుడు ఆయన దాదాపు ముప్పది యేండ్ల యీడు గలవాడు. | 23 | And Jesus himself began to be about thirty years of age, being (as was supposed) the son of Joseph, which was the **son** of Heli, Gen 5:1, 1st Chron 1:1, Matt 1:1 |
| ఆయన యోసేపు కుమారుడని ఎంచబడెను. యోసేపు హేలీకి, హేలీ మత్తతుకు, మత్తతు లేవికి, లేవి మెల్కీకి, | 24 | Which was the son of Matthat, which was the son of Levi, which was the son of Melchi, which was the son of Janna, which was the son of Joseph, |
| మెల్కీ యన్నకు, యన్న యోసేపుకు, యోసేపు మత్తతీయకు, మత్తతీయ ఆమోసుకు, ఆమోసు నాహోముకు నాహోము ఎస్లికి, ఎస్లి నగ్గయికి, | 25 | Which was the son of Mattathias, which was the son of Amos, which was the son of Naum, which was the son of Esli, which was the son of Nagge, |
| వనగ్గయి మయతుకు, మయతు మత్తతీయకు, మత్తతీయ సిమియకు, సిమియ యోశేఖుకు, యోశేఖు యోదాకు, | 26 | Which was the son of Maath, which was the son of Mattathias, which was the son of Semei, which was the son of Joseph, which was the son of Juda, |
| యోదా యొహన్నకు, యొహన్న రేసాకు, రేసా జెరుబ్బాబెలుకు, జెరుబ్బాబెలు షయల్తీయేలుకు నేరికి, | 27 | Which was the son of Joanna, which was the son of Rhesa, which was the son of Zorobabel, which was the son of Salathiel, which was the son of Neri, |
| నేరి మెల్కీకి, మెల్కీ అద్దికి, అద్ది కోసాముకు, కోసాము ఎల్మదాముకు, ఎల్మదాము ఏరుకు, | 28 | Which was the son of Melchi, which was the son of Addi, which was the son of Cosam, which was the son of Elmodam, which was the son of Er, |
| ఏరు యెహోషువకు, యెహోషువ ఎలీయెజెరుకు, ఎలీయెజెరు యోరీముకు, యోరీము మత్తతుకు, మత్తతు లేవికి, | 29 | Which was the son of Jose, which was the son of Eliezer, which was the son of Jorim, which was the son of Matthat, which was the son of Levi, |
| లేవి షిమ్యోనుకు, షిమ్యోను యూదాకు, యూదా యోసేపుకు, యోసేపు యోనాముకు, యోనాము ఎల్యాకీముకు, | 30 | Which was the son of Simeon, which was the son of Juda, which was the son of Joseph, which was the son of Jonan, which was the son of Eliakim, |
| ఎల్యాకీము మెలెయాకు, మెలెయా మెన్నాకు, మెన్నా మత్తతాకు, మత్తతా నాతానుకు, నాతాను దావీదుకు, | 31 | Which was the son of Melea, which was the son of Menan, which was the son of Mattatha, which was the son of Nathan, which was the son of David, |
| దావీదు యెష్షయికి, యెష్షయి ఓబేదుకు, ఓబేదు బోయజుకు, బోయజు శల్మానుకు, శల్మాను నయస్సోనుకు, | 32 | Which was the son of Jesse, which was the son of Obed, which was the son of Booz, which was the son of Salmon, which was the son of Naasson, |
| నయస్సోను అమ్మీనాదాబుకు, అమ్మీనాదాబు అరాముకు, అరాము ఎస్రోముకు, | 33 | Which was the son of Aminadab, which was the |

| | | |
|---|---|---|
| ఎస్రోము పెరెసుకు, పెరెసు యూదాకు, | | son of Aram, which was the son of Esrom, which was the son of Phares, which was the son of **Juda**, Heb 7:14, Rev 5:5 |
| యూదా యాకోబుకు, యాకోబు ఇస్సాకుకు, ఇస్సాకు అబ్రాహాముకు, అబ్రాహాము తెరహుకు, తెరహు నాహోరుకు, | **34** | Which was the son of Jacob, which was the son of Isaac, which was the son of Abraham, which was the son of **Thara**, which was the son of Nachor, Gen 11:24 |
| నాహోరు సెరూగుకు, సెరూగు రయూకు, రయూ పెలెగుకు, పెలెగు హెబెరుకు, హెబెరు షేలహుకు, | **35** | Which was the son of Saruch, which was the son of Ragau, which was the son of **Phalec**, which was the son of Heber, which was the son of **Sala**, Gen 11:17 Gen 11:12 |
| షేలహు కేయినానుకు, కేయినాను అర్పక్షదుకు, అర్పక్షదు షేమునకు, షేము నోవహుకు, నోవహు లెమెకుకు, | **36** | Which was the son of Cainan, which was the son of Arphaxad, which was the son of Sem, which was the son of Noe, which was the son of Lamech, |
| లెమెకు మెతూషెలకు, మెతూషెల హానోకుకు, హానోకు యెరెదుకు, యెరెదు మహలలేలుకు మహలలేలు కేయినానుకు, | **37** | Which was the son of Mathusala, which was the son of Enoch, which was the son of Jared, which was the son of Maleleel, which was the son of Cainan, |
| కేయినాను ఎనోషుకు, ఎనోషు షేతుకు, షేతు ఆదాముకు, ఆదాము దేవునికి కుమారుడు. | **38** | Which was the son of Enos, which was the son of Seth, which was the son of Adam, which was the son of God. |